# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

శుక్రవారం | 26 | ఏప్రిల్ | 2024 పేజీలు: 5


## ఓటర్ స్లిప్పులను పంపిణీ చేయండి

### జిల్లా కలెక్టర్



మునగాల ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి): మునగాల మండల కేంద్రంలోని మండల రెవెన్యూ కార్యాలయంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ మునగాల మండల బి ఎల్ ఓ లతో వెబ్ కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించి రాబోయే పార్లమెంట్ ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పులను పంపిణీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఇట్టి సమావేశంలో మునగాల మండల తాసిల్దార్ వి ఆంజనేయులు, సూపర్వైజర్లు మరియు బిఎల్వోలు పాల్గొన్నారు.

# మెజార్టీ ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తాం

### మండుటెండని సైతం లెక్కచేయకుండా కదం తొక్కిన కాంగ్రెస్ కార్యకర్తలు



**రామన్న రాకతో పులకరించిన రామన్నపేట**

**భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి**

**అభివృద్ధికి చిరునామా కాంగ్రెస్**

**నకిరేకల్ ఎమ్మెల్యే వేముల**

రామన్నపేట ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి: పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నకిరేకల్ నియోజకవర్గం రామన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకై నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న.. మునుగోడు ఎమ్మెల్యే భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి , నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం , తెలంగాణ రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్. ఈ కార్యక్రమంలో రామన్నపేట మండల యం.పి.పి పూస బాలమణి, జెడ్పీటీసీ పున్న లక్ష్మి-జగన్ మెహన్, మండల పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి మల్లారెడ్డి, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు. ఈ సందర్భంగా రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల ర్యాలీకి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలిపించుటకై ఇంత పెద్ద ఎత్తున మండుటెండలో వచ్చిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు. జరిగిన ఎమ్మెల్యే ఎలక్షన్లో 68,000 వేల పైచిలుకు మెజార్టీతో వేముల వీరేశం గెలిపించారు దానికి మీకు ఏమిచ్చినా తక్కువే. భువనగిరిలో కాంగ్రెస్ జెండా మూడోసారి ఎగురుతుంది నకిరేకల్ లో ఒక గుంట నక్క పార్టీకి మోసంచేసి పోయింది. గుంత నక్క పోతే ఒక పులిని తెచ్చుకున్నాం అన్నం ..మిగతా 2లో



# కొనుగోలు కేంద్రాలలో రైతులు దగా

### తాలూ, తరుగు పేరుతో అదనపు తూకం... క్వింటాకు 2 నుంచి 3 కిలోల అదనపు తూకం అదనపు తూకం డబ్బులు ఎవరి ఖాతాలోకి...?

సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 25, (ప్రజాజ్యోతి) : ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు దగాకు గురి అవుతున్నారు. ప్రైవేటు వ్యాపారులకు అమ్మి మోసపోవద్దు అంటూ ప్రచారం చేస్తున్న ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనూ దగా చేస్తున్నారు. రైతుల వద్ద తాలు తరుగు పేరుతో అదనపు తూకాలు వేస్తూ రైతులను నష్టాలపాలు చేస్తున్నారు. ప్రైవేట్ వ్యాపారుల కంటే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే రైతులు ఎక్కువగా దగాకు గురి అవుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అసలే సాగునీరు లేక అష్ట కష్టాలు పడి పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి రైతులు నానా యాతనలు పడాల్సిన పరిస్థితులు దాపురించాయి. ప్రతి బస్తాకు తరుగు పేరుతో అదనంగా తూకాలు వేస్తూ రైతులను దగా చేస్తున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. ఇలా అదనంగా తూకం వేసిన ధాన్యం డబ్బులు ఎవరి ఖాతాలోకి వెళుతున్నాయో తెలియడం లేదని రైతులు రాజకీయ పార్టీల నాయకులు ఆరోపిస్తున్నారు. సంస్థాన్ నారాయణపురం మండలంలో గుజ్జ, సంస్థాన్ నారాయణపురం సింగిల్ విండోల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. ప్రతి సింగిల్ విండో పరిధిలో మూడు, నాలుగు కొనుగోలు కేంద్రాలు ..మిగతా 2లో

# ఆగి ఉన్న లారీని ఢీ కొట్టిన కారు

### ఆరుగురు మృతి

### మృతి చెందిన వారిలో చిన్నారి

### మృతులంతా ఒకటే కుటుంబానికి చెందినవారు..

కోదాడ టౌన్ ఏప్రిల్ 25 ( ప్రజా జ్యోతి): ఆగి ఉన్న లారీని కారు ఢీ కొట్టిన సంఘటనలో ఆరుగురు మృతి చెందిన సంఘటన కోదాడ పట్టణ పరిధిలోని శ్రీరంగాపురం జాతీయ రహదారి వద్ద చోటుచేసుకుంది. హైదరాబాదు నుండి విజయవాడ వెళుతున్న కారు శ్రీరంగాపురం స్టేజి వద్ద ఆగి ఉన్న లారీని ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. కోదాడ మండలం చిమ్మిరియాల గ్రామానికి చెందిన జిల్లా శ్రీకాంత్ ఉద్యోగరీత్యా హైదరాబాదులో నివాసం ఉంటున్నాడు. ఈ క్రమంలోనే తన పాపకు విజయవాడ వద్ద గల గుణదల వద్ద పుట్టు వెంట్రుకల కార్యక్రమానికి హైదరాబాదులోని మణికొండ నుండి ఒకటిన్నర ప్రాంతంలో బయలుదేరి వెళుతున్న క్రమంలో శ్రీరంగాపురం జాతీయ రహదారి వద్ద లారీ ఆగి ఉండడంతో వెనుక నుండి లారీ డీ కొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న జిల్లా శ్రీకాంత్(30) వారి పెద్ద పాప లాస్య (4)శ్రీకాంత్ అత్త మామ నల్లమల్లమాణిక్యమ్మ(50) నల్లమల్లరామచంద్రరావు (55) ..మిగతా 2లో





# మెజార్టీ ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తాం

మొదటి పేజీ తరువాయి...

పెట్టిన వారికి సున్నం పెట్టిన వ్యక్తి అతను 10 సంవత్సరాల్లో కెసిఆర్ ఆయన ఇంట్లో ఉద్యోగాలు ఇచ్చుకుండు తప్పా విద్యార్థులకు ఒక్క ఉద్యోగం సక్కగ ఇవ్వలేదు. అన్ని పేపర్ లీకులే.నేను 2009లో ఎంపీగా ఉన్నప్పుడు పిలాయిపల్లి కాల్వను ఏపీ లింగోటం చెరువు వరకు నిర్మాణం చేశారా అని బెడ మండలంలో ప్రతి ఎకరానికి నీరు పారేలా ప్రాణాలిక చేస్తాం నకిరేకల్ నియోజకవర్గంలో రావన్నపేట మండలం వన్ సైడ్ గా ఉండాలి కాంగ్రెస్కు భారీ మెజార్టీ రావాలి కవిత జైల్లో ఉండి ఆమె వచ్చే బతుకమ్మ అక్కడ ఆడుతుంది కేసీఆర్ కుటుంబం చేసిన పాపాలు అటువంటిది తెలంగాణ ఇచ్చిన పార్టీ పేదలపాటి కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా నిర్మాణం చేసుకుందాం మీ అందరి సహకారంతో మీ అందరి కష్టంతో చామల కిరణ్ కుమార్ రెడ్డి భారీ మెజారిటీతో గెలవబోతున్నాడు రావన్నపేట మీ ర్యాలీని చూస్తే నాకు గుండె ధైర్యం పెరిగింది నాకు టికెట్ డిక్లేర్ అయిన 20 రోజుల నుండి నా గెలుపు కోసం అహర్నిశలు కష్టపడుతున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదములు ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చిన వాడిని రాణపేట అంతేనే బ్రాండ్ మళ్లీ రామన్నపేట ను నియోజకవర్గ కేంద్రంగా చేసుకుందాం గతంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వానికి ఏ విషయంలో కూడా చిత్తశుద్ధి లేదు రానా పేట రైల్వే స్టేషన్ లో ఉన్న రైలు ఆగే విధంగా చేస్తామ రానబిడ్డ బోనగిరి రోడ్డను విస్తరణ చేసుకుందాం వంద పడకల ఆసుపత్రి నిర్మాణం చేసుకున్నాం. అవినీతిని పరుదైన కేసీఆర్ని సంవత్సరాల్లో బిజెపి ఏం చేయలేక పోయింది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే ఆయన అవినీతి చిత్తాన్ని బయటపెడుతుంది



# యశోద ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

## యశోద ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నరాల రుక్మారావు

మునగాల ఏప్రిల్ 25 ( ప్రజా జ్యోతి): మునగాల మండలం బరకద్గూం గ్రామంలో జనాలు రద్దీగా ఉండే ప్రాంతమైన ఫ్లైఓవర్ సమీపంలో యశోద ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంచినీటి చలివేంద్ర కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని యశోద ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ నరాల రుక్మారావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రిటైర్ ప్రధానోపాధ్యాయులు ఒరుగంటి రవి, మునగాల మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ సామాజిక కార్యకర్త గంధం సైదులు మరియు ఇతర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఆగి ఉన్న లారీని ఢీ కొట్టిన కారు

మొదటి పేజీ తరువాయి...

శ్రీకాంత్ బామ్మర్ది కృష్ణంరాజు (30) అతని భార్య స్వర్ణకుమారి(26) అక్కడికక్కడే మృతి చెందారు. శ్రీకాంత్ భార్య నాగమణి తీవ్ర గాయాలయ్యాయి. మిగిలిన ముగ్గురు కుటుంబ సభ్యులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఒకే కుటుంబానికి చెందిన వారు కావడంతో విషాదఛాయలు నమ్ముకున్నాయి. మరో ఐదు నిమిషాలు గడిస్తే చిమ్మిరియాల వద్ద ఉన్న శ్రీకాంత్ పెద్దమ్మ నందిగామ కుమారిని సైతం కారులో



ఎక్కించుకొని గుణదల తీసుకుని వెళ్లాల్సి ఉంది. ఇంతలోనే ఈ ప్రమాదం చోటు చేసుకోవడంతో చిమిర్యాల గ్రామవాసులు సైతం కన్నీటి పర్యంతమయ్యారు. అలాగే ఖమ్మం జిల్లా బోనకల్ మండలం గోవిందపురం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. హైదరాబాదు మణికొండ లోని ఫ్రెండ్స్ కాలనీలో శ్రీకాంత్ అతని బామ్మర్ది కృష్ణంరాజు కార్ డ్రైవర్లుగా పనిచేస్తూ అలాగే శ్రీకాంతమ..

# తెలంగాణను సాధించుకొని అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిది

## మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

అనంతగిరి ఏప్రిల్ 25( ప్రజా జ్యోతి): తెలంగాణను సాధించుకొని అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిది అని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్,పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు కటికం సత్తయ్య గౌడ్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడో మర్చిపోయిందని,పార్టీ చేరికల మీద ఉన్న దృష్టి ప్రజాసమస్యల పరిష్కారంపై లేదని ఎద్దేవ చేశారు.డిసెంబర్ 9 పోయి 4 నెలలు అయిందని ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు కాలేదని అన్నారు.రైతులను నట్టేట ముంచి, కష్టాలపాలు చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు అధికారంలోకి వస్తే రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పిన హామీలు గుర్తున్నాయని ప్రశ్నించారు.మహిళలకు ఇస్తానన్న 2500,తులం



బంగారం ఇస్తానని చెప్పి ఇవ్వకుండా.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందన్నారు. కాంగ్రెస్ పాలనకు బిఆర్ఎస్ పాలనకు తేడా ఏంటో ప్రతి కార్యకర్త బాధ్యతగా ప్రజలకు వివరించాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. గత ఎన్నికల్లో జరిగిన తప్పిదాలను కార్యకర్తలు గ్రహించి జరగనున్న ఎన్నిక ల్లో పార్టీ గెలుపుకు సహకరించాలన్నారు.ప్రతి కార్యకర్త బాధ్యతగా గడప గడపకు వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసేలా ప్రజలకు పార్టీ అభివృద్ధి కార్య కమాలు తెలియచేయాలన్నారు. గడిచిన కొద్ది రోజుల్లోనే ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని కేసీఆర్ పాలనే బాగుందేదని



గ్రామాలలో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .ఇచ్చిన హామీల నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంపి ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.పార్టీలో ఉండి ఉన్నతమైన పదవులు అనుభవించి కన్నతల్లి లాంటి పార్టీకి ద్రోహం చేసిన వారిని ప్రజలు విశ్వసించారు.నల్గొండ పార్లమెంట్ ఎన్నికల్లో కార్యకర్తల కృషితో బిఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపు కోసం కృషి చేసి కోదాడ నుండి భారీ మెజార్టీ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలలో రైతులు దగా



ఏర్పాటు చేసి వందల లారీల ధాన్యాన్ని సేకరిస్తున్నారు. తూకాలు వేసే సమయంలో ప్రతి 40 కిలోల ధాన్యం బస్తా తూకంలో బస్తా తరుగుపోను అదనంగా అరకిలో నుంచి కిలో వరకు అదనపు తూకం వేస్తున్నట్లు కొనుగోలు కేంద్రాలలో రైతులు వివరిస్తున్నారు. ఇలా ప్రతి క్వింటాకు రెండు నుంచి మూడు కిలోల ధాన్యం అదనంగా తూకం వేసి రైతుల నుంచి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సేకరిస్తున్నారు. ఇలా ప్రతి లారీకి మూడు నుంచి 6 క్వింటాళ్ల ధాన్యం అదనంగా రైస్ మిల్లులకు చేరుతున్నది. ఇలా అదనంగా వచ్చిన ధాన్యాన్ని రైస్ మిల్లుల యజమానులు, ధాన్యం కొనుగోలు చేసే నిర్వాహకులు కలిసి లక్షల్లో లాభపడుతున్నట్లు రైతులు, రాజకీయ పార్టీల నాయకుల నుంచి ఆరోపణలు వస్తున్నాయి.

సింగిల్ విండోల చైర్మన్లు, సిబ్బంది మాత్రం సివిల్ సప్లై అధికారులు, రైస్ మిల్లు యజమానులు చెప్పినట్లుగానే తాము ప్రతి 40 కిలోల బస్తాకు కిలో 200 గ్రాముల వరకు అదనపు తూకాలు వేస్తున్నట్లు వివరిస్తున్నారు. రైస్ మిల్లులలో దిగుమతి సరిగ్గా జరగక తరుగు వస్తున్నట్లు వారు వివరిస్తున్నారు. కానీ వారి వాదనలో నిజం లేదని లారీ తూకం వేసిన రశీదులే స్పష్టం చేస్తున్నాయి. మండల కేంద్రం నుంచి 795 బస్తాలతో వెళ్లిన లారీ రైస్ మిల్లు వద్ద తూకం వేయగా సుమారు 7 క్వింటాళ్ల ధాన్యం అదనంగా తూకం వచ్చినట్లు కాటా వేసిన రశీదుల్లో స్పష్టంగా ఉన్నది. మరో లారీలో 379 బస్తాలతో వెళ్ళగా అందులోనూ నాలుగు క్వింటాళ్ల వరకు అదనంగా ధాన్యము వచ్చినట్లు స్పష్టంగా తెలుస్తుంది.

**పలుకుబడి ఉంటే తాలు, తేమ ఉన్న తూకాలు వేస్తారు....**

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పలుకుబడి ఉన్న రైతులు రాజకీయ నాయకుల ధాన్యాన్ని మాత్రం తాలు, తేమ ఉన్న అదనపు తూకం లేకుండానే తూకాలు వేస్తున్నారని రైతులు ఆరోపించారు. పలుకుబడితో వ్యవసాయ అధికారులను కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను బెదిరించి కొందరు, లంచాలు ఇచ్చి మరి కొందరు తూకాలు వేయిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. వారి ధాన్యం వలన రైస్ మిల్లుల వద్ద తాలు, తేమ ఉందనే పేరుతో ఇతర రైతుల ధాన్యం లోనూ కోతలు విధిస్తున్నారని ఆ రైతుల ఆరోపిస్తున్నారు. తాము కష్టపడి తాలు తేమ లేకుండా చేసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు కేంద్రం నిర్వాహకులు నష్టాలకు గురి చేస్తున్నారని ఆరోపించారు. పలుకుబడి కలిగిన ఒక రైతు ధాన్యము తాలు ఉందని హమాలీలు పక్కన పెట్టినా, సింగిల్ విండో చైర్మన్ సిఫారసుతో ఆ ధాన్యాన్ని తూకం వేసినట్లు హమాలీలు, రైతులు వివరించారు. ఆ ధాన్యం లారీనే రైస్ మిల్లు యజమాని నేడు తరుగు తాలు పేరుతో పక్కన పెట్టారని ఆరోపించారు. ఇలా పలుకుబడి పైరవీలతో తూకాలు వేసిన ధాన్యం వలన తామంతా నష్టపోతున్నామని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.

# బ్రోంకో న్యూమోనియా వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ఊపిరితిత్తుల వ్యాధి నిపుణులు డాక్టర్ కృష్ణమోహన్ రెడ్డి**

**వ్యక్తిగత పరిశుభ్రత, మంచి అలవాట్ల తో పాటు ప్రతి సంవత్సరం ఇంఫ్లూఎంజా వాక్సిన్ తీసుకుంటే వ్యాధికి చెక్ పెట్టవచ్చు**

**మిర్యాలగూడలో అవగాహన సదస్సు**



మిర్యాలగూడ, ఏప్రిల్ 25, ( ప్రజా జ్యోతి ): ఊపిరితిత్తుల్లో శ్వాస కోశ వ్యాధి అయిన బ్రోంకో న్యూమోనియా వ్యాధి బారిన పడకుండా ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఊపిరితిత్తుల వ్యాధి నిపుణులు, మలక్పేట్ యశోద ఆసుపత్రి సీనియర్ వైద్యులు డాక్టర్ కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక ఎస్పీ గార్డెన్స్ లో న్యూమోనియా వ్యాధిపై నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రోకో న్యూమోనియా వైరస్ బ్యాక్టీరియా, ఫంగస్, వాతావరణ కాలుష్యం లోని క్రిముల వలన నిమోనియా వ్యాధి బారిన పడే అవకాశం ఉందన్నారు. వ్యక్తిగత ఆహారపు అలవాట్లు, అపరిశుభ్రమైన వ్యవహార శైలి అనుసరించే వారికి ముఖ్యంగా ధూమపానం,మద్యపానం, అతి శీతల పానీయాలు తీసుకునే వారికి వ్యాధి సోకే ప్రభావం ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ వ్యాధి సోకిన వారికి ఊపిరితిత్తుల్లో వాయు కోశాలు, నాళాలు మూసుకుపోయి శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు కలుగుతాయని అన్నారు. వ్యాధి తీవ్రత ఎక్కువైతే ఊపిరితిత్తులు గాలి గదులు అన్నిట్లో తీవ్రమైన మంట,నీరు,చీము చేరి శ్వాస అందక ప్రాణాలు కోల్పోయే పరిస్థితి కూడా వస్తుందన్నారు. మిర్యాలగూడ ప్రాంతానికి చెందిన ఓ మహిళ ఈ వ్యాధి సోకి తీవ్ర ఇబ్బందులు పడుతూ తమ ఆసుపత్రికి రావడంతో సకాలంలో తాము చికిత్స అందజేసి ప్రాణాలు కాపాడమని అన్నారు. ముందుగా ప్రారంభ దశలోనే వ్యాధిని గుర్తించి సరైన చికిత్స అందజేస్తే తక్కువ ఖర్చుతోనే వ్యాధి తగ్గుతుందన్నారు. శరీరంలో రోగ నిరోధక శక్తి తగ్గటం వలన ఈ వ్యాధి సోకే అవకాశం ఉన్నందువలన ప్రతి సంవత్సరం ఇన్ఫ్యూఎన్ జా వ్యాక్సిన్ తీసుకోవాలనికోరారు. పరిశుభ్రమైన పౌష్టిక ఆహారాన్ని తీసుకోవటం, చెడు వ్యసనాలకు దూరంగా ఉండటం వలన వ్యాధి బారిన పడకుండా ఉండొచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు అంబటి గిరి ప్రసాద్, బాలాజీ నాయక్, మలక్ పేట యశోద డైరెక్టర్ గోరు కంటి పవన్, యూనిట్ హెడ్ శ్రీనివాస్ రెడ్డి, ఆస్పత్రి పి ఆర్ ఓ లు శ్రీనివాస్, వాసు కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్య అందిస్తాం

**జాతీయ స్థాయి పోటీ పరీక్షలలో ర్యాంకులు సాధించేందుకు కృషి**

**మొదటి సంవత్సరంలోనే అత్యుత్తమ ఫలితాలు సాధించడం హర్షణీయం**

కోదాడ టౌన్ ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి):తమ విద్యా సంస్థ ఎన్ ఆర్ ఎస్ జూనియర్ కాలేజ్ ను స్థాపించిన మొదటి సంవత్సరంలోనే అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు కోదాడ కు చెందిన ఎన్ ఆర్ ఎస్ జూనియర్ కాలేజ్ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి లు తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాలలో కాలేజ్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన సందర్భంగా గురువారం కాలేజ్ లో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు జరిగిన సన్మాన కార్యక్రమంలో, అనంతరం జరిగిన ప్రెస్ మీట్ లో వారు పాల్గొని మాట్లాడారు. కోదాడ ప్రాంతంలో విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో ఇంటర్ విద్యను అందించే లక్ష్యం తో తమ కాలేజ్ ను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఇందుకోసం కార్పొరేట్ కాలేజ్ లలో అనుభవం కలిగిన లెక్చరర్ల తో విద్యాబోధన చేయిస్తున్నట్లు తెలిపారు. విద్యాపరంగా కోదాడ లో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పి, కోదాడ ప్రాంత విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించేలా తాము కాలేజ్ ను స్థాపించామని, కాలేజ్ నిర్వహణలో పూర్తిగా నైతిక విలువలు పాటిస్తున్నట్లు తెలిపారు. తమ పై నమ్మకముంచి తమ కాలేజ్ లో విద్యార్థులను చేర్పించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు పట్టుదల తో చదివి ఇంటర్మీడియట్ లో మంచి మార్కులు సాధించడం హర్షణీయమన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ భవిష్యత్తులో కూడా మంచి ఫలితాలు సాధిస్తామని తెలిపారు. వచ్చే సంవత్సరం ఐఐటీ మెయిన్స్, నీట్ పరీక్షలలో జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కాలేజ్ ప్రిన్సిపల్ వేణు గోపాల్, వైస్ ప్రిన్సిపాల్ జీ వీ,పలువురు లెక్చరర్ల,

# పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన ఎమ్మార్వో, ఎస్సై

పాలక వీడు, ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి ): సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం లో గురు వారం రోజున పాలకీడు,తశీల్దార్ శ్రీదేవి.ఎస్సై లక్ష్మి నర్సయ్యతో కలిసి మండలం లో ని పలు గ్రామాలలో ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. తదుపరి తహశీల్దార్ కార్యాలయంలో పోలింగ్ స్లీప్, ఓటర్ సమాచార గైడ్ ల గురించి జిల్లా కలెక్టర్ నిర్వహించిన వీడియోపోలింగ్ కాన్ఫరెన్స్ లో బి ఎల్ ఓ,సూపర్వైజర్స్ తో కలిసి పాల్గొని, ప్రతి ఇంటికి వెళ్లి పోలింగ్ స్లిప్ లు విధిగా ఇవ్వాలని, ప్రతి ఒక్కరు ఎలక్షన్ డ్యూటీ లో తప్పక పాల్గొనాలని అక్కడ చేయవలసిన పనుల, విధి విధానాల గురించి వారికీ దిశా నిర్దేశం చేశారు.





# ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడ్డ ధనావత్ ప్రకాష్ పై చర్యలు తీసుకోవాలంటూ ఆర్ డి ఓ కి ఫిర్యాదు



మిర్యాలగూడ, ఏప్రిల్ 25, ( ప్రజా జ్యోతి ): పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలవుతున్న నేపథ్యంలో ప్రభుత్వ గిరిజన బాలుర గురుకుల పాఠశాలలో పనిచేస్తూన్న ఉపాధ్యాయుడు ధనావత్ ప్రకాష్ నిబంధనలకు విరుద్ధంగా పార్టీ కార్యకలాపాలలో పాల్గొంటున్నారని అతనిపై చర్యలు తీసుకోవాలంటూ ఎంపీటీసీల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జం సైదులు గురువారం ఏ ఆర్ ఓ, మిర్యాలగూడ ఆర్డీవో శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేశారు. దామరచర్ల గురుకుల పాఠశాలలో అవుట్సోర్సింగ్ ఉపాధ్యాయుడుగా ప్రభుత్వ జీతం తీసుకుంటూ బి ఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలలో జెండా కప్పుకొని మరి పాల్గొంటున్నారని, ఎన్నికల కొడుకు విరుద్ధంగా పనిచేస్తున్న అతనిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# మిషన్ భగీరద పైపు లీకేజితో వ్యవసాయ భూమిలో వృధా గా నీళ్లు

**సంబంధిత అధికారులకు తెలిపినా పట్టించుకొని వైనం**

**సమస్య గురించి వివరించినా అటు వైపు రాని వైనం**

**పాలకుల పర్యవేక్షణ లోపమా?**

**అధికారుల అలసత్వమా?**

పాలక వీడు, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం కోమటికుంట గ్రామంలో నాలుగు రోజుల నుండి మిషన్ భగీరథ నీళు రావడం లేదని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. 44 డిగ్రీల ఎండ తో ప్రజలు అల్లాడుతూ ఉంటే నీళ్ల సమస్య ప్రజలను ఇబ్బందులుకు గురి చేస్తున్నదని ప్రజలు వాపోతున్నారు. విపరీతమైన ఎండలతో ప్రజలు, పశు పక్షాదులు ప్రాణాలు పోయేంత విపత్కర పరిస్థితులలో, నీటి ఆవాశ్యకత దృష్టిలో ఉంచుకొని నీటి సమస్య లేకుండా చూడాల్సిన అధికారులు, సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోవటం వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నదని ప్రజలు అంటున్నారు. కోమటి కుంట నుండి హనుమయ్య గూడెం మధ్యలో ముస్లిం ల కబరిస్తాన్ దగ్గర ఆర్ %ఁ%బి రోడ్ ప్రక్కన మిషన్ భగీరద పైపు లైన్ ఎయిర్ వాల్ దగ్గర పైపు పగిలి నీళ్లు వృధాగా పంట పొలాలకు పోతున్నాయి అని అధికారులకు చరవాణి ద్వారా సమాచారం అందించి సమస్య గురించి వివరించి నా,అది నా పరిధిలో కి రాదు అని మరో అధికారికి చెప్పండి అని సదరు వ్యక్తి చెప్పగా, తను సూచించిన మరో అధికారికి సమస్య గురించి తెలియజేయగా మీరు చెప్పిన లొకేషన్ మాకు తెలియదు మా అధికారి వెంకటేశ్వర్లు కి తెలుపండి అని సెలవిచ్చారు, ఇతను కూడా అంతా విని ఇది మా పరిధిలో లేదు అని సెలవిచ్చారు. మీ పై అధికారులకు సమస్య తెలుపగా మీ నంబర్ ఇచ్చారు, మీరు మాకు తెలియదని చెప్పడం లో అర్థం ఏమిటి అని ప్రశ్నించగా సమస్య యొక్క ఫొటోలో నాకు పంపు తరువాత చూస్తాను అని ఇప్పటికి మూడు రోజులు అయింది. ఇప్పటి వరకు ఎలాంటి మరమ్మత్తులు చేయలేదు, ఏ అధికారి రాలేదు. ఇంతటి నిర్లక్ష్యనికి కారణం పాలకుల పర్యవేక్షణ లోపమా? అధికారుల అలసత్వమా? తక్షణమే పైపులైన్ లేకజీ మరమ్మత్తులు చేసి సకాలంలో సంబంధిత గ్రామంలో నీళ్లు వచ్చేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



# మండల సర్వసభ్య సమావేశం

**తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలి**

నాంపల్లి,ఏప్రిల్,25(ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం సర్వసభ్య సమావేశం మండల ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేతా రవీందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎండల తీవ్రత అధికంగా ఉన్నందువలన ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, రోజు రోజుకు వాతావరణంలో మార్పులు సంభవిస్తున్నందున అధిక ఉష్ణోగ్రత నమోదవుతున్నాయని అన్నారు. ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలని అన్నారు. ప్రతి గ్రామంలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా, ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలని అధికారులకు సూచించారు. ప్రతి గ్రామంలో మంచినీటి వసతి సౌకర్యాలు ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో మేరీ స్వర్ణకుమారి, ఎంపీటీసీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కీటక జనిత వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**డాక్టర్ లక్ష్మీ ప్రసన్న**

అనంతగిరి ఏప్రిల్ 25( ప్రజా జ్యోతి): కీటక జనిత వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ లక్ష్మీప్రసన్న అన్నారు. అంతర్జాతీయ మలేరియా డే సందర్భంగా త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మరింత సమానత్వ ప్రపంచం కోసం మలేరియాతో పోరాటాన్ని ఉధృతం చేయాలి అనే నినాదంతో మలేరియాను అరికట్టవచ్చునని అన్నారు. మలేరియా జబ్బును హాని కలిగించే ఆడ అనాఫిస్ దోమలు మన ఇంటి పరిసరాల నీటి స్థావరాలలో పెరిగి



రాత్రి పూట కుట్టడం జరుగుతుందని అన్నారు. ఈ దోమ కుట్టడం వలన ఎక్కవగా ప్లాస్మోడియా ఫల్సిపారం, ప్లాస్మోడీయం వైవాక్స్ బారిన పడి చలి జ్వరం,రోజు విడిచి రోజు జ్వరం బారిన పడతారని అన్నారు. ప్రజలు పరిసరాల్లో నీరు నిల్వలేకుండ చూసుకోవాలని, ప్రతీ వారానికి ఒకసారి పూల కుండిలలో, టైర్లలో చిన్న చిన్న పాత్రలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని సూచించారు. ఇంట్లోకి దోమలు రాకుండా దోమతెరలు, కిటికీలకు జాలీలు బిగించుకోవాలని,పొడవు చేతుల చొక్కాలు ధరించి తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. 2030 నాటికి ఇండియాను మలేరియా రహిత దేశంగా అవతరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరినాథ్, ప్రసన్న, శ్రావణి, రత్నమేరి, శైలజ, కళావతి, విజయ్ కుమార్, కృష్ణమూర్తి, శ్రీదేవి, విజయ, మహేశ్వరి, రమాదేవి, రమ,మంజుల ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .



## రైల్వేస్టేషన్లో సుమారు 25 వేల విలువైన మద్యం పట్టివేత

మిర్యాలగూడ, ఏప్రిల్ 25, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ రైల్వే స్టేషన్లో గురువారం సాయంత్రం రైల్వే పోలీసులు, ఎక్సైజ్ అధికారులు నిర్వహించిన తనిఖీల్లో సుమారు రూ25,440ల విలువైన 38 అక్రమ మద్యం బాటిల్లు స్వాధీనం చేసుకున్నారు. సాయంత్రం నాలుగున్నర గంటలకు మిర్యాలగూడ, నల్లగొండ రైల్వే పోలీస్ ఇన్స్పెక్టర్, ఎస్ఐ కె.సాలకమ్మ, ఎక్సైజ్ ఎస్ఐ రాఘువేందర్లు సంయుక్తంగా నిర్వహిస్తున్న తనిఖీల్లో ప్లాట్ ఫామ్ నెంబర్ ఒకటి రెండు బ్యాగులు అనుమానాస్పదంగా కనిపించడంతో ఒక ప్రయానికుడిని అడగ్గా తనదని పేర్కొన్నాడని తెలిపారు. బ్యాగులు తెరిచి చూపాలని కోరగా తెరిచాడని, బ్యాగుల్లో 12 మాన్షన్ హౌస్ బాటిల్లు సుమారు రూ.8,280లు, రాయల్ స్టాగ్ 12 బాట్టిల్లు రూ.10,080లు, 8 ఇంపిరియల్ బ్లూ బాటిల్లు రూ.5760లు,6 బడ్ వైజర్ మాగ్నమ్ బోటిళ్లు రూ1320ల విలువైనవి ఉన్నాయని తెలిపారు. వాటిని ఎక్సైజ్ ఎస్ఐ రాఘువేందర్ కు అప్పగించారు.

## ఐటీ హబ్ ఏర్పాటు చేయడమే లక్ష్యం

**పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బుర్ర నర్సయ్య గౌడ్**

రామన్నపేట ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి: భువనగిరి జిల్లా కేంద్రంలో ఐటి హబ్ ఏర్పాటు చేయడమే తన లక్ష్య మని భువనగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బుర్ర నర్సయ్య గౌడ్ అన్నారు. స్థానిక రామన్నపేట మండల కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిబద్ధతో పనిచేస్తానని ఆశీర్వదించి హక్కున చేర్చుకోవాలని కోరారు. దేశాభివృద్ధి ప్రధాని మోడీతోనే సాధ్యమవుతుందని ఆర్థిక వ్యవస్థను మెరుగు పర చిన్న ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. జిల్లా కేంద్రంలో ఇండస్ట్రియల్ కారిడర్ తేవడంతోపాటుగా రాచకొండను పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేస్తారని ఆయన హామీ ఇచ్చారు. తెలంగాణ ఉద్యమ కాలంలో డాక్టరు డాక్టర్ వృత్తినిహొవదులుకొని ప్రజాక్షేత్రంలో అందరి సమస్యల పరిష్కార దిశగా పోరాటం చేశానని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసరి మల్లేశం ,తాడూరు శ్రీనివాస్, కనగంటి వెంకటాచారి, డోగిపర్తి సుభాష్, నకరికంటి మొగులయ్య, సిందం లింగయ్య ,మల్లేశం, పల్లపు దుర్గయ్య, దావునూరి వెంకటేశం, కొమ్ము యాదయ్య, వనం అంజయ్య, కూనూరు సుధాకర్ ,ఏలూరు రవి, యాదాసు లక్ష్మణ్, గోరిగే బీరప్ప ,మోటే చక్రపాణి ,సురేష్ వెంకట్, అక్కన్న పెల్లి సైదులు, సుర్వి హరిబాబు, గురుకు సైదులు ,తదితరులు పాల్గొన్నారు.





## మాదిగ కులస్తులపై ప్రభుత్వ నిర్లక్ష్యం సరికాదు

**మహిళలతో మాట్లాడుతున్న ఎంఆర్పిఎస్ నాయకులు.**

ఆలేరు, ఏప్రిల్ 25, (ప్రజాజ్యోతి): మాదిగ కులస్తులపై ప్రభుత్వం నిర్లక్ష్యం సరికాదని అన్ని రంగాలలో మాదిగ కులస్తులకు ప్రాధాన్యత కల్పించాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు గ్యార నరేష్ అన్నారు. గురువారం ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామంలో జరిగిన ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన, కొత్త రాష్ట్రం ఏర్పడిన మాదిగల బ్రతుకులలో మార్పు రాలేదని, ఇప్పటికీ అణిచివేతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓటు బ్యాంకుగానే తమను భావిస్తున్నారు తప్ప తమ బ్రతుకులు బాగు చేసేందుకు ఏ పార్టీ కృషి చేయలేదని అన్నారు. విద్య, ఉపాధి, ఆర్థిక రంగాలలో వెనుకబడి పోయామని, ఇప్పటికైనా తమకు అన్ని రంగాలలో ప్రాధాన్యత కల్పించి సముచితమైన స్థానం కల్పించేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ రాష్ట్ర నాయకుడు మీసాల ఉప్పలయ్య, జిల్లా గౌరవ అధ్యక్షుడు మూక రవి ప్రకాష్, ఆలేరు మండల అధ్యక్షుడు అందే సుధాకర్, గుండాల మండల అధ్యక్షుడు నత్తి కృష్ణ, యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు ఎర్ర విజయ్, ఆత్మకూరు మండల అధ్యక్షుడు మందుల పరుశరాములు, రాజపేట మండల అధ్యక్షుడు గొల్లూరి ప్రభాకర్, ఎమ్మెస్ ఎఫ్ జిల్లా నాయకులు బోడ నరేష్, సీనియర్ నాయకులు పెరుమాండ్ల స్వామి, ర్యాగల విజయ్, కొంపల్లి సందీప్, ముద్దిపాక దయాకర్ ఇతరులు ఉన్నారు.

## ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలి

**ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న ఉప్పల ముత్యాలు**

ఆలేరు, ఏప్రిల్ 25, (ప్రజాజ్యోతి): ఉపాధి హామీ కూలీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఉప్పల ముత్యాలు అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి కూలీల సమస్యలపై గురువారం ఆలేరు మండలం శారాజిపేట గ్రామంలో సమావేశం నిర్వహించారు. ఈ ఈ సమావేశానికి విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉపాధి హామీ కూలీలకు కనీస వేతనంగా 600 రూపాయలు అందజేయాలని అన్నారు. కూలీలకు పనిముట్లు అందజేయాలని, పనిచేస్తున్న ప్రాంతాలలో వేసవికాలంలో కూలీలకు టెంట్లు వేసి,, త్రాగునీటి సౌకర్యం కల్పించాలని, ఐదు కిలోమీటర్ల లోపు రవాణా చార్జీలు అందజేయాలని అన్నారు. ఉపాధి హామీ పనులలో భాగంగా మీటర్ పొడవు రెండు మీటర్ల వెడల్పు లోతు తీయడం వ్యవసాయ కూలీలకు గిట్టుబాటు కావడం లేదని అన్నారు. ఉపాధి హామీ కూలీలకు వారానికి ఒకసారి వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో ఉపాధి హామీ కూలీల సమస్యలపై పలుమార్లు అధికారులకు వినతి పత్రాలు అందజేసిన సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం లేదని, ఈ విషయంలో నూతన ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి దూడల లింగం, యాదమ్మ, నరసమ్మ, లక్ష్మి, ఉప్పలమ్మ, మంగమ్మ తదితరులు ఉన్నారు.






## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

తుర్కపల్లి మండలం, ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి): తుర్కపల్లి మండలం తిరుమలపూర్ గ్రామానికి చెందిన జలతారు యాదగిరి కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబానికి తిరుమలాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వంగ నారాయణ రెడ్డి 50 కేజీల బియ్యం ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగ రాజిరెడ్డి ,అయినాల మహేందర్ రెడ్డి, వెల్లిదా కనకరాజు, జలతారు మధు, దుర్గయ్య, మాదాపురం శంకరయ్య, తిరుమలాపూర్ మాజీ ఉప సర్పంచ్ సముద్రాల వెంకటేష్, జల్తార్ నరసింహులు ,బూసి మల్లయ్య ,నల్ల కిష్టయ్య, రాములు, పాల్గొన్నారు

## ఇంటర్లో రాష్టస్థాయి ర్యాంకును సాధించిన వాసాలమర్రి విద్యార్థి



తుర్కపల్లి మండలం, ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి ): తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామానికి చెందిన పలుగుల విశ్వంత్ ఇంటర్ ఎంపీసీ మొదటి సంవత్సర ఫలితాల్లో 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి తెలంగాణ రాష్ట్రంలోనే టాపర్గా నిలిచారు .విశ్వంత్ కృషి పట్టుదల తల్లిదండ్రుల ప్రోత్సాహంతో మంచి మార్కులు సాధించి గ్రామానికి ,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువచ్చారని, రాబోవు రోజుల్లో విశ్వంత్ కు ఉజ్వల భవిష్యత్తు ఉందని గ్రామస్తులు హర్షాన్ని వ్యక్తం చేశారు

# బీజేపీ కార్నర్ మీటింగ్‌లను విజయవంతం చేయాలి



యాదాద్రి(వలిగొండ)ఏప్రిల్ 25(ప్రజాజ్యోతి న్యూస్) : మే 1 వ తేదీ నుండి 8 వ తేదీ వరకు బిజెపి ఆధ్వర్యంలో మండలంలో నిర్వహించే కార్నర్ మీటింగ్ లను విజయవంతం చేయాలని భువనగిరి అసెంబ్లీ ప్రభారి మోతేపాక సాంబయ్య అన్నారు. గురువారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన బిజెపి పదాధికారుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల సందర్భముగా మే 1 వ తేదీ నుండి 8 వ తేదీ వరకు నిర్వహించే కార్నర్ మీటింగ్ లను విజయవంతం చేయాలని, మే 3 వ తేదీన చౌటుప్పల్ లో నిర్వహించి భారీ బహిరంగ సభకు ప్రధాని మోడీ పాల్గొంటున్నారని భహిరంగ సభకు ఈ ప్రాంతం నుండి ప్రజలు కార్యకర్తలు భారీగా పాల్గొని విజయంతం చేయాలన్నారు. కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించి పార్లమెంట్ ఎన్నికల్లో బూర నర్సయ్య గౌడ్ గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొప్పుల యాదిరెడ్డి, రాచకొండ కృష్ణ, బోళ్ల సుదర్శన్ , లింగ స్వామి ,మారోజు అనిల్ కుమార్, డోగిపర్తి సంతోష్,అపిశెట్టి సంతోష్, బండారపు రాములు, దయాకర్, నాగరాజు, మహేష్, అరుణ్, రంజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడిలో గ్రాడ్యుయేషన్ డే

సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 25, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని సెంటర్లో గురువారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ప్రీ స్కూల్ పిల్లలకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శ్రీదేవి, అంగన్వాడి టీచర్ సునీత ,ఆయా భారతమ్మ, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## తనయుడు కోసం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి తండ్రి వాసుదేవ రెడ్డి ప్రచారం

యాదాద్రి(వలిగొండ)ఏప్రిల్ 25(ప్రజాజ్యోతి న్యూస్). : మండలంలోని ఎం. తుర్కపల్లిలో కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకై ఆయన తండ్రి చామల వాసుదేవ రెడ్డి మాజీ సర్పంచ్ తుమ్మల పద్మమ్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల యుగంధర్ రెడ్డి తో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భముగా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి ఆయన తన



కుమారుడు కిరణ్ కుమార్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతు ప్రచారం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో బట్టు ఎల్లయ్య, పల్సం పాండరి, బట్టు రాజు, పల్సం రవి, గుండు జగన్మోహన్ రెడ్డి, గుండు వెంకటరెడ్డి, తుమ్మల మధుసూదన్ రెడ్డి, తుమ్మల సత్యనారాయణ రెడ్డి, బత్తిని నగేష్, బట్టు అంజి తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న చామల కిరణ్ కుమార్ రెడ్డి

కార్యకర్తలలోజోస్ నింపుతున్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి .



రామన్నపేట ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి: యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం లోనీ బోగారం గ్రామంలో భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రచారంలో దూసుకుపోయారు మొదటిసారి గ్రామానికి వచ్చిన సందర్భంగా ముందుగా ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి వివేకానంద సెంటర్లో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నన్ను గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తా మళ్లీ భువనగిరి గడ్డపై ఎగిరేది మువ్వన్నెల జెండా ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై వీర సైన్యులై 13 వ తారీకు వరకు కష్టపడి అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన మెజార్టీని కాంగ్రెస్ పార్టీకి మీరందరు కృషితో ఇవ్వాలని ఈ సందర్భంగా కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గోగు పద్మ సత్తయ్య యాదవ్ పాల్గొన్న వారు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మద్యపురి ఐలయ్య, మాజీ సర్పంచ్ గంపల రామచంద్ర రెడ్డి, రాపోలు శివరంజని బలరాం, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గోగు హరిప్రసాద్ ,జిల్లా నాయకులు కునూరు సాయికుమార్ గౌడ్, బొడ్డుపల్లి లింగయ్య ,ఎండి ఇమామ్, గోగు కిష్టయ్య, తదితర కాంగ్రెస్ నాయకత్వం యువత భారీ ఎత్తున పాల్గొన్నారు.

# నేషనల్ హైవేల పక్కన వాహనాలు ఆగకుండా చర్యలు తీసుకోవాలి

సామాజిక కార్యకర్త గంధం సైదులు



మునగాల ఏప్రిల్ 25 ( ప్రజా జ్యోతి): నేషనల్ హైవేల పక్కన వాహనాలు ఆగకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త గంధం సైదులు గురువారం ఒక ప్రకటనలో కోరారు. చిన్న, పెద్ద వాహనదారుల కోసం హైవేల పక్కన విశ్రాంతి ప్లేస్ లో చాలా ఉన్నాయని, ఆ ప్రదేశాల్లో వాహనాలు నిలుపుకుంటే ఎలాంటి ప్రమాదాలు జరిగే అవకాశం ఉండదు. గత మూడు, నాలుగు రోజుల్లోనే మునగాల మండలం ముకుందాపురం వద్ద రోడ్డు పక్కనే ఆగి ఉన్న కంటైనర్ను ఢీకొట్టడంతో విజయవాడకు చెందిన నవ దంపతులు మృతి చెందిన విషయం తెలిసిందే. అది మరవక ముందే గురువారం కోదాడ పరిధిలోని దుర్గాపురం వద్ద రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని కారు వెనకనుంచి ఢీ కొట్టిన ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు చనిపోవడం బాధాకరం. ఇలాంటి సంఘటనలు తిరిగి పునరావృతం కాకుండా పోలీస్ వారు హైవేపై సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పోలీస్ ఆఫీసర్లు తమ పరిధిలోని వాహనదారులకు అవగాహన కల్పించాలని కోరుతున్నాను. ఈ ప్రమాదాల్లో చనిపోయిన వారి కుటుంబాలకు తక్షణ సహాయం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



# ఆలేరులో ఇంటింటికి బిజెపి ఎన్నికల ప్రచారం

ఆలేరు సిల్క్ నగర్లో ప్రచారం నిర్వహిస్తున్న బిజెపి నాయకులు.

ఆలేరు, ఏప్రిల్ 25, (ప్రజాజ్యోతి): భువనగిరి పార్లమెంటు స్థానానికి బిజెపి అభ్యర్థి డాక్టర్ బూర నరసయ్య గౌడ్ కు ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తూ గురువారం ఆలేరు పట్టణంలో కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటికి బిజెపి కార్యక్రమం నిర్వహించారు. మూడోసారి కేంద్రంలో బిజెపి అధికారంలోకి రానున్నదని మోడీ ఆధ్వర్యంలో దేశం మరింతగా అభివృద్ధి చెంది అగ్రదేశాల సరసన నిలవనున్నదని రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు, కిసాన్ మోర్చా నాయకుడు బొడ్డు అబ్బయ్య, జిల్లా అధికార ప్రతినిధి ఇంద్రసేనారెడ్డి అన్నారు. ఆలేరు పట్టణంలోని 188వ బూతు సిల్క్ నగర్ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధికార ప్రతినిధి కామిటికారి కృష్ణ, పట్టణ అధ్యక్షుడు నంద గంగేష్, పట్టణ ప్రధాన కార్యదర్శిలు కళ్లెం రాజు, వడ్డేమాన్ నరేందర్, 28 బూతు అధ్యక్షుడు బీజని కొమరయ్య తదితరులున్నారు.